క్లుప్తంగా

బీఆర్‌ఎస్ నాయకులు ఆరోపణలు మానుకోవాలి



సిరిసిల్లటౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమాన్ని తప్పపడుతూ బీఆర్‌ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను మానుకోవాలని టీపీసీసీ కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సిరిసిల్లలోని ప్రెస్‌క్లబ్‌లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ వల్లే వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోయిందని, పవర్‌లూమ్స్‌కు విద్యుత్ సబ్సిడీని 10 హెచ్‌పీల నుంచి 25కు పెంచినందుకు సీఎం రేవంత్‌రెడ్డి,సహకరించిన మంత్రులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెల్ముల స్వరూపరెడ్డి, పార్టీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కామని వనిత, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు దేవరాజు, వెంగల అశోక్ పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ సమావేశం

సిరిసిల్లటౌన్: పురపాలక సంఘం అత్యవసర సమావేశాన్ని బుధవారం నిర్వహిస్తున్నట్లు సిరిసిల్ల కమిషనర్ దుబ్బాక లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు కౌన్సిల్ సమావేశ మందిరంలో చైర్‌పర్సన్ జిందం కళ అధ్యక్షతన జరుగుతుందన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి



బోయినపల్లి: ఆయిల్‌పామ్ సాగుచేసే రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారిణి కేఆర్.లత పేర్కొన్నారు. మండలంలోని కొదురుపాక రైతువేదిక భవనంలో మంగళవారం రైతునేస్తం చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయిల్‌పామ్ పంటలసాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేములవాడ ఏడీఏ జే. రామారావు వరి కోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యాసంగిలో మొక్కజొన్న సాగు తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎంఏవో కేసిరెడ్డి ప్రణీత, వేములవాడ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి లోకేశ్, ఏఈవోలు శ్రీదేవి, రవళి, లక్ష్మణ్, అనూష రైతులు ఉన్నారు.

నియామకం

ఎల్లారెడ్డిపేట: ఆలిండియా క్రిబ్కో ఫర్టిలైజర్స్ సంస్థ డైరెక్టర్‌గా అల్మాస్‌పూర్ సింగిల్‌విండో చైర్మన్ ఉచ్చిడి మోహన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనను నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అభినందించారు.



మాసం అన్వేష్

కోనరావుపేట: కేటీఆర్ సేన మండలశాఖ అధ్యక్షుడిగా సుద్దాలకు చెందిన మాసం అన్వేష్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు నియామకపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి శీలం స్వామి, మహిళా నాయకురాలు కుర్ర సావిత్రి, కోడె శ్రీనివాస్, వినయ్, పొట్లపెల్లి కిషన్, ఆవునూరి నవీన్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



మాట్లాడుతున్న ఆనందరెడ్డి

వేములవాడరూరల్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, పట్టణానికి చెందిన డా.ఆనందరెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని కోనాయపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో అవోపా ఆధ్వర్యంలో విద్యార్థులకు దాదాపు 50 వేల విలువగల దుస్తులు, షూస్, టై, బెల్ట్, ఐడీకార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుంచే విద్యార్థులు క్రీడలపై ఆసక్తి చూపాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సదానందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రేష్మ, కౌన్సిలర్ లావణ్య, అవోపా వేములవాడ యూనిట్ అధ్యక్షుడు వంగల మహేశ్, శ్రీనివాస్, మద్ది సత్యనారాయణ, ప్రసాద్, లక్ష్మణ్, శ్రీనివాస్, రామస్వామి, పాల్గొన్నారు.

గుండెపోటుతో భవన కార్మికురాలు మృతి

సిరిసిల్లటౌన్: భవన కార్మికురాలు గుండెపోటుతో మృతిచెందిన ఘటన సిరిసిల్లలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..పట్టణంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన క్యాతం లలిత(47) మంగళవారం రోజు లాగే పనులు చేస్తుండగా..గుండెపోటుతో కుప్పకూలింది. వెంటనే ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినటుల వైద్యులు తెలిపారు. మృతురాలికి మతిస్థిమితం సరిగా లేని భర్త, కొడుకు, ఇద్దరు కూతుళ్లున్నారు.

పవర్ సబ్సిడీపై హర్షం



సిరిసిల్ల : టీజీఈఆర్‌సీ చైర్మన్ రంగారావుతో సిరిసిల్ల పాలిస్టర్ అసోసియేషన్ ప్రతినిధులు



సిరిసిల్ల టౌన్ : మాట్లాడుతున్న వస్త్ర పరిశ్రమ జేఏసీ నేతలు

సిరిసిల్ల/సిరిసిల్లటౌన్: వస్త్ర పరిశ్రమకు 10 హెచ్‌పీల వరకు ఉన్న 50 శాతం విద్యుత్ సబ్సిడీని 25 హెచ్‌పీలకు పెంచడంపై సిరిసిల్ల పాలిస్టర్ అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈఆర్‌సీ చైర్మన్ రంగారావు తీసుకున్న నిర్ణయంపై పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆడెపు భాస్కర్, ప్రధాన కార్యదర్శి అంకాలపు రవి, కోశాధికారి మండల బాలరాజు హర్షం వ్యక్తం చేశారు. సహకరించిన సీఎం, మంత్రులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కేటీఆర్, సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములుకు కృతజ్ఞతలు తెలిపారు.

పోరాట ఫలితమే విద్యుత్ సబ్సిడీ

సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ జేఏసీ ఆధ్వర్యంలో గతంలో చేపట్టిన పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం ఈఆర్‌సీ ద్వారా విద్యుత్ సబ్సిడీ పెంచిందని వస్త్రపరిశ్రమ జేఏసీ నాయకులు పేర్కొన్నారు. స్థానిక చేనేత వస్త్రవ్యాపార సంఘంలో మంగళవారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. ఇందుకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. జేఏసీ చైర్మన్ తాటిపాముల దామోదర్, గౌడ రాజు, ఎల్లయ్య, వెంకటరమణ, లక్ష్మీనారాయణ, కోడం అశోక్, మధు, మూశం రమేశ్, పంతం రవి, రమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న డీఐఈవో శ్రీనివాస్

సిరిసిల్లకల్చరల్: విద్యార్థులు చదువుతోపాటు అన్నిరంగాల్లో రాణించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గాజుల మల్లయ్య ఫంక్షన్‌హాల్‌లో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు ఉన్నత అవకాశాలున్నాయని, ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సుల్లో ప్రాధాన్యం పెరుగుతోందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కనక శ్రీ విజయ రఘునందన్ మాట్లాడుతూ దాతల ఔదార్యం, ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలన్నారు. బదిలీపై వెళ్లిన లెక్చరర్ దీటి దేవయ్య, లింగం, రవీందర్, రాజును ఘనంగా సత్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. అధ్యాపకులు బుర్ర వెంకటేశం గౌడ్, సామల వివేకానంద, కనకయ్య, చంద్రమౌళి, అరుంధతి, చంద్రశేఖర్, విజయ, శౌదర్, సుజిత పాల్గొన్నారు.

మున్సిపల్ సాధారణ సమావేశం



మాట్లాడుతున్న పట్టణ ప్రణాళిక అధికారి అన్సర్

వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి అధ్యక్షతన మంగళవారం మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ఎజెండా అంశాలను వివరించారు. అనంతరం కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్‌తో పాటు భార్యాభర్తల రెగ్యులరైజేషన్ స్కీమ్ కూడా తీసుకొస్తామని ఎన్నికల ముందు ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలను మళ్లీ ఎల్ఆర్ఎస్ పేరుతో ఎలా వేధిస్తుందన్నారు. కౌన్సిలర్ ఇప్పపూల అజయ్ మాట్లాడుతూ వీధి కుక్కలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాటి నియంత్రణకు కమిటీ వేయాలన్నారు. కౌన్సిలర్ గోలి మహేశ్ మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో నిర్మించిన సమీకృత మార్కెట్ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను కోరారు. అనంతరం సమావేశంలోని ఎజెండా అంశాలకు తీర్మానాన్ని ఆమోదింపజేశారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి, వైస్ చైర్మన్ బింగి మహేశ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, తదితరులున్నారు.

భవన నిర్మాణ కార్మికులకు పని కల్పించాలి

సిరిసిల్లటౌన్: ఇతర రాష్ట్రాల కార్మికుల వల్ల ఇబ్బంది పడుతున్న భవన నిర్మాణ కార్మికులకు అధికారులు పనులు కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కడారి రాములు కోరారు. కార్మికుల సమస్యలను తెలుసుకునేందుకు మంగళవారం ఉదయం సిరిసిల్లలోని లేబర్‌అడ్డాకు వెళ్లి వారితో మాట్లాడారు. ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకొస్తున్న కాంట్రాక్టర్లపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక అవసరాలకు ఇసుకకు పర్మిషన్లు ఇవ్వాలని కోరారు. నాయకులు అజ్జ వేణు, కలికోట దేవదాసు, తంగళ్లపల్లి మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్‌ను విమర్శిస్తే ఊరుకోం



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, పార్టీని విమర్శిస్తే ఊరుకోబోమని కాంగ్రెస్ మండల నాయకులు హెచ్చరించారు. మండలకేంద్రంలో మంగళవారం వారు మాట్లాడుతూ.. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండే ఆది శ్రీనివాస్‌ను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యకు లేదన్నారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, నాయకులు రాంరెడ్డి, రాజేందర్, శ్రీనివాస్ యాదవ్, కృష్ణమూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్‌గౌడ్, గణేశ్, చెన్ని బాబు, రాములు, బాల్‌రెడ్డి, నంది కిషన్, అంజాగౌడ్, వెంకటేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేదంపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

తంగళ్లపల్లి: మండలంలోని సారంపల్లి గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో మంగళవారం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో 9వ ఆయుర్వేద దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయుర్వేద పితామహుడు శ్రీ ధన్వంతరీ జయంతిని పురస్కరించుకొని ఆయుర్వేద డే నిర్వహిస్తారని తెలిపారు. ఆయుర్వేదం, హెల్త్‌క్యాంపు, యోగా వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శకుంతల, వైస్ ప్రిన్సిపాల్ వినోద, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ కల్యాణి, బ్యూలా కుమారి, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నీరటి తిరుపతి, ఫార్మసిస్ట్ ప్రవీన్, హెల్త్ సూపర్‌వైజర్ మమత, యోగా టీచర్ శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏడు ఎల్‌వోసీలు అందజేత

వేములవాడఅర్బన్: అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి రూ.12లక్షల ఎల్‌వోసీలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం అందజేశారు. వేములవాడ అర్బన్ మండలానికి చెందిన పర్శరాములకు రూ.2.20లక్షలు, సిరిసిల్లలోని బీవైనగర్‌కు చెందిన మహేందర్ రూ.1.50లక్షలు, కోనరావుపేట మండలం మర్రిమడ్లకు చెందిన కె.తిరుపతికి రూ.90వేలు, చందుర్తి మండలం తిమ్మాపూర్‌కు చెందిన బి.పద్మకు రూ.1.25లక్షలు, కోనరావుపేట మండలం కొండాపూర్‌కు చెందిన వ్యక్తికి రూ.75వేలు, తంగళ్లపల్లి మండలం తాడూర్‌కు చెందిన వి.లక్ష్మికి రూ.2.50లక్షలు, హైదరాబాద్‌కు చెందిన జి.శ్రీనివాస్‌కు రూ.3లక్షలు మంజూరు చేయించారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్



కోనరావుపేట: విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రజాసంబంధాల అధికారి మామిండ్ల దశరథం అన్నారు. 2024 పదో తరగతి ఫలితాల్లో కొలనూరు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఏ.కీర్తన (9.5 జీపీఏ), ఎన్ సుప్రియ(9.0 జీపీఏ), వినయ్ (9.0 జీపీఏ) సాధించగా రూ. 3,016, రూ. 2016, రూ. 2016 చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులు అందించి సన్మానించారు.

సంక్షిప్త వార్తలు

● **రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక**

వేములవాడరూరల్: వేములవాడ మండలంలోని నూకలమర్రి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పాలకుర్తి సుదీక్ష రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. ఉమ్మడి జిల్లాస్థాయి కబడ్డీ నుంచి బాలికల విభాగంలో అండర్-17లో పాలకుర్తి సుదీక్ష ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల ఆవరణలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు సన్మానించారు. రాములు, టీచర్ జ్యోతి, శ్రీనివాస్, అశోక్, మహేశ్, పుష్పలత తదితరులున్నారు.

● **మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**

వేములవాడఅర్బన్: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా రిసోర్స్ పర్సన్ యాదగిరి అన్నారు. మంగళవారం పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో మదకద్రవ్యాల వినియోగం ద్వారా కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు జయంత్, రాజు, రవీందర్, అరుంధతి, సరిత, సరళ, స్వాతి, మాధవి తదితరులున్నారు.

● **అవార్డు అందజేత**

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న గొడిశెల రాజశేఖర్‌కు జాతీయస్థాయిలో యంగ్ ఇండియా సేవా పురస్కారం దక్కింది. హైదరాబాద్‌లో నిర్వహించిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఈ అవార్డును ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఐపీఎస్ చేతులమీదుగా ఆయన సోమవారం రాత్రి అందుకున్నారు. కొన్నేళ్లుగా విధులు నిర్వహిస్తూ రక్తదానం, యువతకు ఉద్యోగం కోసం కోచింగ్, ఉచిత ఫిజికల్ శిక్షణ ఇస్తూ యువతను సమాజసేవలో భాగస్వామ్యం చేసేందుకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనికి గుర్తింపుగా పురస్కారం అందించినట్లు ఆయన పేర్కొన్నారు.

● **వ్యక్తిపై కేసు**

తంగళ్లపల్లి: మండలకేంద్రంలో ఎలాంటి అనుమతి లేకుండా ఇంట్లో టపాసులు నిల్వ చేసిన వ్యక్తిపై మంగళవారం సాయంత్రం కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన అడ్డగట్ల ప్రవీణ్ అనుమతి లేకుండా టపాసులు ఇంటిలో నిల్వ చేసి అమ్ముతున్నాడనే సమాచారం మేరకు సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. రూ.74,310 విలువైన టపాసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

● **బెటాలియన్‌లో సమస్యలు పరిష్కరించాలి**

వేములవాడఅర్బన్: బెటాలియన్‌లో పోలీస్ సమస్యలను పరిష్కరించాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జింక అనిల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బెటాలియన్ పోలీసులు తమ సమస్యలను పరిష్కరించాలని నిరసన తెలిపితే పట్టించుకోకపోవడం, సస్పెండ్ చేయడం సరికాదన్నారు.

● **కొవ్వొత్తులతో ర్యాలీ**

వీర్నపల్లి: మండలకేంద్రంలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఎస్సై ఎల్లయ్యగౌడ్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పోలీసులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, ఉపసర్పంచ్ బోయిని రవి,జంగం అంజయ్య,భగవంతం,పరమాల పర్శరాములు,రవి,లింబాద్రి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

● **చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి**

తంగళ్లపల్లి: మండలంలోని ఇందిరానగర్ భరత్‌నగర్ గ్రామ పంచాయతీకి చెందిన రాచర్ల బాలయ్య (63) చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలయ్య కొన్ని నెలలుగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. దీంతో మనోవేదనకు గురై రెండ్రోజుల క్రితం పురుగుల మందు తాగాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు.

● **వ్యక్తికి తీవ్రగాయాలు**

వీర్నపల్లి: మండలంలోని పెద్దవాగు హైలెవల్ బ్రిడ్జి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అంబేడ్కర్‌నగర్‌కు చెందిన బెస్త గోపాల్ అడవిపదిరలోని బంధువుల ఇంటికి వెళ్లి తిరుగుపయనమయ్యాడు. పెద్దవాగు వంతెనపైకి రాగానే కందకంలో పడిపోగా గోపాల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం 108లో ఎల్లారెడ్డిపేటలోని ఓ ఆస్పత్రికి తరలించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బ్రిడ్జివద్ద రక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

● **తాత్కాలిక రోడ్డు వేయండి**

వీర్నపల్లి: మండలంలోని అడవిపదిర గ్రామానికి వెళ్లేదారిలో వంతెన నిర్మాణంలో ఉన్నందున తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాకు మండల మార్కెట్ కమిటీ చైర్మన్ లకావత్ రాములు నాయక్,వైస్ చైర్మన్ లెంకల లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. వంతెన పక్కన తాత్కాలిక రోడ్డు నిర్మాణం చేపట్టాలని కలెక్టర్‌కు వినతిపత్రంను అందజేశారు. గ్రామస్తులు ఉత్తం అంజయ్య, తిరుపతిరెడ్డి, తదితరులున్నారు.

● **విద్యార్థులకు గుర్తింపు కార్డుల పంపిణీ**

ఎల్లారెడ్డిపేట: నారాయణపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు లద్దునూరి శ్రీనివాస్ అనే సామాజిక కార్యకర్త మంగళవారం గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. విద్యార్థులు అవకాశాలను వినియోగించుకొని ఉన్నత చదువులు చదువుకోవాలన్నారు. నారాయణపూర్ సేవాసమితి సభ్యులు లద్దునూరి తిరుపతి, దేవిరెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ భాగ్య, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపేట: మండలంలోని అక్కపల్లి గ్రామ శివారులోని లేత మామిండ్లవాగుపై వంతెన నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. గత ప్రభుత్వం వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించింది. నిధులు మంజూరు చేస్తున్నట్లు అప్పటి మంత్రి కేటీఆర్ ప్రకటించారు. ప్రభుత్వం మారడంతో నిధుల మంజూరు నిలిచిపోయింది. లేత మామిండ్ల వాగుపై వంతెన లేకపోవడంతో ఏటా వర్షాకాలంలో ఎల్లారెడ్డిపేట, కోనరావుపేట, వీర్నపల్లి మండలాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు మళ్లీ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించి వంతెన నిర్మాణానికి కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి: కిరణ్, ఆర్‌అండ్‌బీ ఏఈఈ, ఎల్లారెడ్డిపేట, ఫోన్‌నంబర్ : 9440818864

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440243048, 9705346626

దళారులను నమ్మి మోసపోవద్దు

- మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



గాలిపెల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

ఇల్లంతకుంట: రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని గాలిపెల్లి తెనుగువానిపల్లె, అనంతగిరి, జవారిపేట వంతడుపుల, తాళ్లపల్లి, నారెడ్డిపల్లె, గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతులకు మద్దతు ధర కల్పించేందుకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, గాలిపెల్లి ప్యాక్స్ చైర్మన్ అనంతరెడ్డి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నారాయణ, ఆదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తెనుగువానిపల్లెలో ఎస్‌డీ ఫ్ నిధులు రూ. 8 లక్షలతో నిర్మించిన యాదవ సంఘం భవనాన్ని ప్రారంభించారు. అంతగిరి పోచమ్మ ఒర్రె వద్ద రూ.కోటి 55 లక్షలతో నిర్మించనున్న వంతెన నిర్మాణానికి భూమిపూజ చేశారు. మండలకేంద్రంలో నాయీబ్రాహ్మణ సంఘం భవనం, మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, గుడిసె ఐలయ్య, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, అంతగిరి వినయ్‌కుమార్, భాస్కర్ రెడ్డి, మీడియా సెల్ కన్వీనర్ బెజ్జంకి శీను, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్ మని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని అనంతగిరి, ఇల్లంతకుంట, రేపాక, ముస్కానిపేట, కందికట్కూర్, వల్లంపట్లకు చెందిన 34 మందికి రూ.9లక్షల 66వేల విలువైన చెక్కులను మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. రాఘవరెడ్డి, పసుల వెంకటి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, అంతగిరి వినయ్‌కుమార్, నరేందర్ రెడ్డి, ప్రసాద్, తదితరులున్నారు.

బైక్ చోరీ కేసులో వ్యక్తికి ఏడాదిన్నర జైలు

ముస్తాబాద్: బైక్ ఎత్తుకెళ్లిన వ్యక్తికి ఏడాది జైలుశిక్షతోపాటు రూ.100 జరిమానా విధిస్తూ సిరిసిల్ల ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పును వెల్లడించారు. ఎస్సై గణేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. 2023 ఆగస్టు 17న ముస్తాబాద్‌లోని బకెట్ బిర్యానీ హోటల్ ముందు యజమాని తన్నీరు నరేందర్ రావు బైక్ పార్క్ చేయగా చోరీ చేశారు. నరేందర్ రావు ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై శేఖర్ విచారణ జరిపి సిద్దిపేట జిల్లా పెద్దగుండావెల్లికి చెందిన పంజా చందును అరెస్టు చేశారు. కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా కోర్టు మానిటరింగ్ ఆఫీసర్ రవీందర్‌నాయుడు, కానిస్టేబుల్ ఆడెపు దేవేందర్ సాక్షులను ప్రవేశపెట్టారు. నేరం రుజువు కావడంతో పంజా చందుకు ఏడాదిన్నర జైలుతోపాటు రూ.100 జరిమానా విధిస్తూ మేజిస్ట్రేట్ తీర్పు వెల్లడించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

డ్రైనేజీ నిర్మిస్తాం

ముస్తాబాద్: మండల తహసీల్దార్ కార్యాలయం రోడ్డులో అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ పనులు త్వరలోనే పూర్తిచేస్తామని పంచాయతీ కార్యదర్శి రమేశ్ తెలిపారు. మంగళవారం ‘సాక్షి’లో డ్రైనేజీ సమస్యపై కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన కార్యదర్శి మురుగు కాలువను శుభ్రం చేయించారు. త్వరలో పంచాయతీ రాజ్ ఏఈతో ప్రతిపాదనలు సిద్ధంచేసి మురుగు కాల్వ నిర్మిస్తామన్నారు.

గీతకార్మికుల మధ్య కుదరని ఏకాభిప్రాయం

ముస్తాబాద్: పోతుగల్‌లో అక్టోబర్1న నూతన కల్లు విధానం అమలుకావాల్సి ఉండగా, గీత కార్మికుల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో నెల రోజులుగా పోతుగల్‌లో కల్లు దుకాణాలు ప్రారంభించలేదు. 60 మంది గీత కార్మికులకు పైగా లైసెన్స్ కలిగి ఉన్నారు. గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కొందరు నెల రోజులుగా ఉపాధి కరువైందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఒకేచోట కల్లు దుకాణం ఏర్పాటు చేయాలని కొందరు కోరుతుండగా వ్యక్తిగత లైసెన్స్ ప్రకారమే ఈత, తాటి చెట్లను పంపిణీ చేసి కల్లు విక్రయాలు సాగేలా చూడాలని మరి కొంతమంది కార్మికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సమస్య పరిష్కరించి గీతవృత్తి కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది



ఎల్లారెడ్డిపేట: ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని ఉద్యోగ విరమణ పొందిన హెచ్ఎం కుబేరస్వామి పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట పెద్దబడిలోని ప్రైమరీ పాఠశాలలో హెడ్‌మాస్టర్‌గా విధులు నిర్వహించిన కుబేరస్వామి మంగళవారం చివరి రోజు విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తోటి ఉపాధ్యాయుల సన్మానించి, వీడ్కోలు పలికారు.

భూగర్భజలాలపై అవగాహన



తంగళ్లపల్లి: మండలంలోని మండెపల్లి మోడల్ స్కూల్‌లో మంగళవారం భూగర్భ జలశాఖ, సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు భూగర్భజలాల నిర్వహణ అభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నీటియొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. జిల్లా భూగర్భ జలాధికారి జి.నరసింహులు, జిల్లా విద్యాధికారి రమేశ్‌కుమార్, నీటిపారుదల శాఖ ఈఈ అమరేందర్ రెడ్డి, ఏపీడీ నర్సింహులు, హైడ్రో జియాలజిస్ట్ ఎనగంటి రవీందర్, ప్రవీన్‌కుమార్, ప్రిన్సిపాల్ విఠల్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

వీర్నపల్లి: గర్జనపల్లి ఉన్నత పాఠశాలలో కేంద్ర వైద్యవిధాన పరిషత్ ఆధ్వర్యంలో కంటివైద్యశిబిరం నిర్వహించారు. డా.పత్తిపాక శ్రీనివాస్, ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్ సాయిచంద్ర విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్య ఉన్న విద్యార్థులను గుర్తించి ఆస్పత్రికి రిఫర్ చేశారు.